

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
మంగళవారం| 30 సెప్టెంబరు 2025
పేజీలు 8


## ఏసీబీ వలలో
# ఆళ్లగడ్డ ఆర్అండ్‌బి శాఖ ఏఈ

- రూ.15వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు


ఏసీబీకి చిక్కిన ఏఈ దూదేకుల దస్తగిరి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ రహదారులు భవనాలుశాఖ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నదూదేకుల దస్తగిరిని సోమవారం జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్నారు. కర్నూలు ఏసీబీ డీఎస్పీ సోమన్న చెప్పిన మేరకు వివరా లు ఇలా ఉన్నాయి.. అనంతపురం జిల్లా రొద్దం మండలం షోలేమర్రి గ్రామానికి చెందిన ఎం.రమేష్ ఎయిర్టెల్ కంపెనీలో కేబుల్ కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. ఆళ్లగడ్డ పట్టణంలో ఓఎఫ్ సి కేబుల్ వేయడానికి పనికి సంబంధించి అనుమతులు రావడం జరిగింది. ఆర్ అండ్ బి రహదారిని కట్ చేసి వేసుకునేందుకు ఆర్ అండ్ బి ఈ ఈ అనుమతులు స్థానిక ఏ ఈ పర్యవేక్షణలోనే చేయాలనే నిబంధనను విధించడం జరిగింది.పనిచేసేందుకు ఏఈ నుండి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు ఏఈ దస్తగిరి రూ.70వేలు లంచం డిమాండ్ చేయడంజరిగింది. రూ. 55వేలు లంచం ఇచ్చేందుకు బాధితుడు కాంట్రాక్టర్ రమేష్ ఒప్పుకున్నారు. ముందుగా 40 వేలు డబ్బు ఇవ్వడం జరిగింది. మిగిలిన రూ.15వేలు కోసం ఏఈ దస్తగిరి ఒత్తిడి చేస్తుండడంతో లంచం ఇవ్వడం ఇష్టం లేక తమకు

మిగతా 2లో




- శ్రీశైలంలో వైభవంగా దసరా మహోత్సవాలు
- మహాగౌరి స్వరూపంలో భ్రామరీ
- వర్షం కారణంగా మల్లన్న గ్రామోత్సవం రద్దు
- రేపు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ

## నంది వాహనంపై
# దేవదేవులు




**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం భ్రమరాంబాదేవి ఉత్సవ మూర్తిని మహాగౌరి స్వరూ పంలో అలంకరించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మహాగౌరీ మాతను ఆశీనులను చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అర్చకులు, వేద పండితులు విశేష పూజా,హారతులిచ్చారు.నవ దుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతుంది. తెల్లని వస్త్రాలను ధరించి చతుర్భుజాలను కలిగిన ఈ దేవిని పూజించడం వల్ల సకల పాపాలు నశించి కష్టాలు తొలిగిపోతాయని భక్తుల నమ్మకం.

**నంది వాహన సేవలో దేవదేవులు :** భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లను నంది వాహనసేవపై అలంకరించారు.అలంకార మండపంలో నంది వాహనాన్ని అధిష్టించిన స్వామి అమ్మవార్లను ఆశీనులను చేయించి అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్చరణతో ప్రత్యేక పూజా హారతులిచ్చారు. వర్షం కారణంగా గ్రామోత్సవాన్ని రద్దుచేసి శ్రీ స్వామి అమ్మవార్లకు ఆలయ ఉత్సవాన్ని జరిపించారు.

మిగతా 2లో

### జ్ఞానప్రదాయిణి శ్రీ సరస్వతీ
## ఆద్యంత రహిత శక్తి స్వరూపిణి

- ఆలయాల్లో నవరాత్రి వైభవం శోభాయామానం
- ఆలయాల్లో చండీ హెూమాలు,అన్నదానాలు
- వైభోవపేతంగా ఎనిమిదో రోజు దేవీ శరన్నవరాత్రులు


5లో

నందమూరినగర్ రామాలయంలో శ్రీసరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

### దాండియా వేడుకల్లో
## మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్


దాండియా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న టీజీ వెంకటేష్

### కౌన్సిల్ సాక్షిగా 2లో
## టీడీపీ వర్సెస్ వైసీపీ

### హంద్రీకి కొనసాగుతున్న
## వరదనీరు


2లో

గాజులదిన్నె ప్రాజెక్టు నీటిని హంద్రీకి విడుదల చేస్తున్న దృశ్యం

6లో
### భక్తులతో కిక్కిరిసిన
## కొలను భారతి



### శ్రీ మహాగౌరీ దుర్గాగా
## కామేశ్వరీ అమ్మవారు

- వేదమంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవ



5లో

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

- డ్యాం 10 గేట్లు 23 అడుగుల ఎత్తు
- ఇన్ ఫ్లో 6,00,363 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 5,86,481 క్యూసెక్కులు
- జలాశయంలో 205 టీఎంసీల నీటి నిల్వలు


2లో

శ్రీశైలం డ్యాం 10 గేట్లు 23 అడుగులు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

శ్రీశైలం జాలాశయం వద్ద వరద ఉధృతి గంట గంటకు పెరుగుతోంది. కృష్ణా నదికి వరద జలాల చేరిక సోమవారం రాత్రి రికార్డ్ స్థాయికి చేరింది. 6,60,000 క్యూసెక్‌ల వరద నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతుండ డంతో గేట్ల ఎత్తును మరో మూడు అడుగులు పెంచి వచ్చిన నీటిని వచ్చినట్లుగా సాగర్ కు విడుదల చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 10 గేట్లు 23 అడుగుల ఎత్తు కు ఎత్తిన అధికారులు 9 గంటల సమయానికి మరో మూడు అడుగులు పెంచారు. దీంతో కృష్ణమ్మ ఊరుకులు పరుగులు పెడుతూ సాగర్ వైపు వెళుతున్న దృశ్యాలు ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి. అంతకంతకు పెరుగుతున్న వరద ఆందోళన కలిగిస్తోంది. వచ్చిన నీటిని వచ్చినట్లుగా విడుదల చేస్తున్నా కృష్ణానదిలో వరద ఉధృతి పెరుగుతుండగా తుంగభద్ర నదిలోనూ పెరుగుతున్న వరద 2009నాటి వరద దృశ్యాలను కళ్ళ ముందు కనిపించి ఆందోళన పెంచుతోంది.

సూర్య
www.suryaa.com



# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి 6 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది.దీంతో డ్యాం వద్ద హై అలర్ట్ వాతావరణం నెలకొంది.డ్యాం పది గేట్ల ద్వారా నాగార్జునసాగర్కు నీటిని విడుదల చేస్తున్న అధికారులు వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గేట్ల ఎత్తును 23 అడుగుల ఎత్తి 5,22,040 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు చేస్తున్నారు.సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల,సుంకేసుల హంద్రీ ప్రాజెక్టుల ద్వారా 6,00,363 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలం జలాశయానికి చేరుతోంది.డ్యాం 10 గేట్ల నుంచే కాకుండా రెండు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ మరో 64,441 క్యూసెక్కులు మొత్తంగా శ్రీశైలం నుంచి 5,86,481 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 5 వేల క్యూసెక్కులు, హెచ్ఎన్ఎస్ఎస్ కు 2,421 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నీటి ఆవిరి రూపంలో 114 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.అలాగే గడిచి 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 29,215 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 14.641 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,067 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.113 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.విద్యుత్ ఉత్పత్తి అనంతరం ఆ నీరు నాగార్జునసాగర్కు విడుదలైంది. ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 883.720 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 205.6627 టీఎంసీల నీటి నిల్వలు నమోదయ్యాయి.

# హంద్రీకి కొనసాగుతున్న వరదనీరు

- జీడీపీ నీటి విడుదలను పెంచిన అధికారులు
- నాల్గవ గేటు ద్వారా 2000 క్యూసెక్కుల నీరు విడుదల

ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో 3000 క్యూసెక్కులు

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టు 4వ గేటు ద్వారా సోమవారం ఉదయం నుంచి 2000 క్యూసెక్కుల నీటిని హంద్రీనదికి అధికారులు విడుదల చేశారు. గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గాజులదిన్నె ప్రాజెక్టుకు గత నాలుగు రోజుల నుంచి వరదనీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 4 టీఎంసీల వరదనీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.5 టీఎంసీలు కాగా ఎగువ ప్రాంతాల నుంచి శనివారం, ఆదివారం రాత్రి వరకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో తగ్గిపోవడంతో నీటి విడుదలను 500 క్యూసెక్కులకు తగ్గించి వేశారు. అయితే అయితే సోమవారం ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరిగింది. ఈ కారణంగా సోమవారం ఉదయం నుంచి జీడీపీ ఏఈ మహమ్మద్ ఆలీ 4వ గేటు ద్వారా 2000 క్యూసెక్కుల నీటిని దిగువ హంద్రీనదికి విడుదల చేసినట్టు తెలిపారు. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు 3000 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో కొసాగింది. నీటి మట్టాన్ని బట్టి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదల చేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన మద్దికెర, దేవకొండ, పత్తికొండ, ఆస్పరి, తుగ్గలి ప్రాంతాలలో వర్షాలు కురవడంతో వరద నీరు వచ్చి జీడీపీని చేరుతున్నట్లు సమాచారం.

# కౌన్సిల్ సాక్షిగా టీడీపీ వర్సెస్ వైసీపీ

- కమీషనర్ వైఖరిపై వైసీపీ ఆగ్రహం
- కోరం లేక సమావేశం వాయిదా
- కౌన్సిల్ సమావేశంలో గందర గోళం




సమావేశాన్ని వాయిదా వేస్తున్న ప్రకటించిన చైర్‌పర్సన్ మాబున్నీసా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సాక్షిగా అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కమీషనర్ బండి శేషన్న వైఖరిపై వైసీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మార్కెట్ వేలాల సమయంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులను కమీషనర్ బయటకు పంపిన విషయంపై కౌన్సిల్‌లో తీవ్ర గందర గోళానికి దారి తీసింది. కమీషనర్ క్షమాపన చెప్పాలని వైసీపీ కౌన్సిలర్లు సమావేశం ప్రారంభం కాగానే డిమాండ్ చేశారు. నిబంధనల మేరకే వేలాల సమయంలో సభ్యులను బయటకు పంపడం జరిగిందని కమీషనర్ సమాధానం ఇస్తూనే క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. దీంతో వైసీపీ కౌన్సిలర్లు సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్‌పర్సన్ మాబున్నీసా ప్రకటించి వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం చైర్‌పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే మార్కెట్ వేలాల సమయంలో జరిగిన అంశాన్ని వైసీపీ కౌన్సిలర్లు సమావేశం



కమీషనర్ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తున్న వైసీపీ కౌన్సిలర్లు

దృష్టికి తీసుకొని వచ్చారు. సభ్యులను గౌరవించకుండా కమీషనర్ వేలాల నుంచి బయటకు వెళ్ళమని చెప్పడంపై వైసీపీ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్లకు ప్రోటోకాల్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ కమీషనర్ క్షమాపణ చెప్పే వరకు అజెండాను చర్చించేదిలేదని పట్టుబట్టారు. కమీషనర్ తన వైఖరిని సమర్ధించుకోవడంతో వైసీపీ కౌన్సిలర్లు సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. ఈ సమయంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ సభ్యుల మధ్య తీవ్ర గందర గోళానికి దారి తీసింది. కౌన్సిల్‌లో అధికారంలో ఉన్న వైసీపీ వ్యూహాత్మకంగా వ్యవహరించి సమావేశాన్ని బాయ్‌కాట్ చేసిందని టీడీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. అజెండాలో మొదటి అంశం టీడీపీ కార్యాలయానికి స్థలం కేటాయింపు ఉండటంతోనే వైసీపీ బాయ్‌కాట్ చేసిందని టీడీపీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. టీడీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజల కోసం నెలకు ఒక్కసారి జరిగే సమావేశాన్ని వాయిదా వేయడం మంచి పద్దతి కాదని అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా



టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాద దృశ్యం

రాజకీయ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై కౌన్సిలర్లు ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, మాబువలిలు తీవ్రం అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశం మొత్తం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో చైర్‌పర్సన్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి వెళ్ళిపోయారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కౌన్సిలర్లు గత కొద్ది నెలల నుంచి అధికారులు మర్యాద ఇవ్వడం లేదని, చివరికి ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపించారు. వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభ్యులకు గౌరవం ఇవ్వకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

# సరస్వతీదేవి అలంకారంలో వాసవీమాత

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సోమవారంనాడు అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య యువకులకు బిందె సేవ కార్యక్రమాన్ని నిర్వహించి పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబాలన్నీ దగ్గరికి వెళ్లి బిందె సేవ కార్యక్రమం చేపట్టారు. రాత్రి 7ః30నిముషాలకు వెల్‌కమ్ డ్యాన్స్ నవదుర్గల వేషాధారణలు అమ్మోరు కథ కార్యక్రమము బొంతల భాగ్యమ్మ కుమారుడు బొంతల ఫణీంద్ర వారి సతీమణి శశికళ, వీరి కుమారులు వరున్ గాంధీ వారి ధర్మపత్ని నాగప్రణవి , మనవడు నిహిత్ వరున్, చక్రేష్ (న్యూలక్ష్మి వెంకటేశ్వర మెడికల్స్) వారి సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# నంది వాహనంపై దేవదేవులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వివిధ కళారూపాల ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేవస్థాన కార్యనిర్వహణాధికారిఎం.శ్రీనివాసరావు,అధికారులు,భక్తులుతదితరులు పాల్గొన్నారు.

**శ్రీశైలంలో నేడు.. :** దసరా మహోత్సవాల్లో భాగంగా 9వ రోజు మంగళవారం సిద్ధిధాయిని అలంకారంలో అమ్మవారుభక్తులకుదర్శనం ఇవ్వనున్నారు.శ్రీస్వామి అమ్మవార్లు అశ్వ వాహనసేవలో దర్శనమిస్తారు.స్వామిఅమ్మవార్లఉత్సవమూర్తులకుగ్రామోత్సవం నిర్వహిస్తారు.

**రేపు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ :** దసరా మహోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలంలో మల్లన్నకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిలు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు.

**శ్రీశైల మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ :** దసరా మహోత్సవంలో భాగంగా శ్రీశైలం మల్లన్న సన్నిధిలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది.రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలం తరలివచ్చారు. ముందుగా పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ క్యూలైన్లలో బారులు తీరారు.దీంతో ఉచిత, శీఘ్ర,అతి శీఘ్ర క్యూలైన్లు లన్నీ భక్తులతో కిక్కిరిస్తాయి. భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.



క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తజనం

# ఏసీబీ వలలో ఆళ్లగడ్డ ఆర్ అండ్ బి శాఖ ఏఈ

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 28న బాధితుడు రమేష్ ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు తాము,తమ సిబ్బంది పథకం ప్రకారము దాడులు నిర్వహించామన్నారు. ఏఈ దస్తగిరి నేరుగా బాధితుడు రమేష్ నుండి తన కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ సోమన్న తెలిపారు. కేసు నమోదు చేసి ఏఈ దస్తగిరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

**లంచం అడిగితే 1064కు ఫోన్ చేయండి.. ఏసీబీ కర్నూల్ డీఎస్పీ :** ప్రభుత్వ అధికారులు ఎవరైనా పనులు చేసేందుకు లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచా రం ఇవ్వాలని ఏసీబీ కర్నూల్ డిఎస్పి సోమన్న కోరారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు మినహా ఏ అధికారి అయిన లంచం ఆడిగితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని కోరారు.



పట్టుబడిన ఆర్ అండ్‌బి ఏఈతో ఏసీబీ అధికారులు

# దాండియా వేడుకల్లో మాజీ ఎంపి టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని కిసాన్ ఘాట్‌లో ఏర్పాటు చేసిన దాండియా వేడుకలకు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘనస్వాగతం పలికారు. దాండియా వేడుకల్లో పాల్గొన్న టీజీ వెంకటేష్ దంపతులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నగరంలో దాండియా వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఈ వేడుకల నిర్వహణలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన యువకులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో పండుగలను కులమతాలకు అతీతంగా జరుపుకుంటామని మరోసారి నిరూపించారని అభినందించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారు రంగురంగుల వస్త్రధారణతో పాల్గొని కార్యక్రమానికి వన్నె తెచ్చారని వివరించారు. కర్నూలు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా తన కుమారుడు, మంత్రి టీజీ భరత్ పారిశ్రామిక విప్లవానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు మీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిర్వహించిన దాండియా వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి.




మాట్లాడుతున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

# మహాగౌరీ అలంకారంలో దర్శనమిచ్చిన చౌడేశ్వరీ మాత

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** నందవరంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారంనాడు అమ్మవారు మహాగౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంకాలం అమ్మవారికి ప్రాకార రథోత్సవం నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు హాజరై దర్శించుకొని వారి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈ.ఒ శ్రీనివాస రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పి.వి కుమార్ రెడ్డీలు అన్ని ఏర్పాట్లను చేశారు.



సూర్య
www.suryaa.com



# కలెక్టర్ చొరవతో లింగాపురం రోడ్డుకు మరమ్మత్తులు



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని సంతజుటూరు లింగాపురం రహదారికి మోక్షం కలిగింది. ఇటీవల నెమళ్లకుంట పర్యటనకు వచ్చిన నంద్యాల జిల్లా కలెక్టరు కు స్థానిక ప్రజలు,గిరిజనులు లింగాపురం రోడ్డు మరమ్మతులు చేయాలని విన్నవించుకున్నారు. అప్పుడు రోడ్డు మరమ్మతులకు అంచనా వేయాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఈ క్రమంలో భాగంగా లింగాపురం రోడ్డు మరమత్తులకు ప్రత్యేక నిధులను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కేటాయించారు.సంత జుటూరు మార్గమధ్యంలో ఉన్న ఈ 2.8 కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు గాను జిల్లా కలెక్టర్ తన ప్రత్యేక గ్రాంటు నుండి రూ.14.5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. గత 7 సంవత్సరాల కాలం నుండి ఈ రోడ్డు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో లింగాపురం గ్రామ ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. వర్షం పడితే చాలు పెద్ద పెద్ద గుంతలో వర్షపు నీరు ఏర్పడి రహదారి గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలిగేది. గతంలో రోడ్డు మర్మతులు గురించి ప్రజలు ఎన్ని మార్లు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ప్రయోజనం శూన్యం. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందన్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్ ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు సోమవారం జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే రోడ్డు మరమ్మతులు చేపడతామని పంచాయతి రాజ్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీరాజ్ ఆయాజ్, ఏ ఈ వెంకటరాముడు, జి సీ పాలెం ఉపసర్పంచ్ చిన్న లింగారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పై అధికారులు దృష్టి సారించాలి

- కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆగ్రహం
- పనులు వేగవంతం చేయాలన్న ఛైర్‌పర్సన్
- వరదబాధితుల సహాయ చర్యలపై ఆరా..



సమస్యలపై అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మున్సిపల్ అధికారులు సమస్యలపై అప్రమత్తంగా ఉండి పరిష్కరించాలని కౌన్సిలర్లు పేర్కొన్నారు. సోమవారం కౌన్సిల్ హాలులో నిర్వహించిన సర్వసభ్య సమావేశం అధికారుల, కౌన్సిలర్ల మధ్య వాడి వేడిగా జరిగింది. ముందుగా కౌన్సిల్ సమావేశానికి ఛైర్మన్ సి.హెచ్ లోకేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు ప్రారంభమైన సమావేశానికి అధికారులు రాకపోవడంతో ఛైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం రెండు రోజుల క్రితం పట్టణలలో కురిసిన వర్షం పట్ల కౌన్సిలర్లు ఫయాజ్, సందీప్‌రెడ్డి, బాలాజీ, రఘునాథ్‌రెడ్డి, తదితరులు చర్చ చేపట్టారు. రాంజల చెరువు పొంగి పొర్లడంతో నీరు పరిసర ప్రాంతాల కాలనీల ఇళ్లలోకి చేరాయన్నారు. దీంతో కాలనీ ప్రజలు వర్షపునీరు రావడంతో నిత్యావసర వస్తువులు, సామాగ్రి నీటిలో మునిగి పూర్తిగా ఆగచాట్లు పడ్డారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేనందున నీరు కాలనీలోని ఇళ్లలోకి వచ్చాయని పేర్కొన్నారు. మరోసారి ఇలా జరగకుండా అధికారులు కాల్వలను వెడెల్పు చేయడం, పూడికలు తీసి నీరు సులువుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల వలన ఆదోనికి జరిగిన నష్టంను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కలిసి కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అలాగే వరద బాధితులకు నిధులు తీసుకురావాలని కోరారు. కూటమి ఎమ్మెల్యే డాక్టర్ పార్థ సారధి బహిరంగ సమావేశాల్లో ప్రభుత్వం నుండి పురపాలక సంఘానికి నిధులు తెచ్చినట్లు చేబుతున్నారన్నారు. అయితే ఎమ్మెల్యే చెప్పిన మాటల్లో వాస్తవముంటే నిధులు చూపించాలన్నారు. వైసీపీ కౌన్సిలర్లు అభివృద్ధికి అనవసరమైన ఆరోపణలు సరికాదన్నారు. అనంతరం అజెండాను చదివి వినిపించారు. వైస్ చైర్మన్ నరసింహులు అజెండా అంశాలను ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ, ఎంఈ సత్యానారాయణ, డిఈలు గోపినాథ్, రామ్మూర్తి, రాజశేఖర్‌రెడ్డి, మేనేజర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- మమ్మల్ని విమర్శించినా పర్వాలేదు రైతులకు న్యాయం చేయండి
- హుసేనాపురంలో పత్తి పంటను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని హుస్సేనాపురం గ్రామంలో అధిక వర్షాలతో నీట మునిగిన పత్తి, పొగాకు పంటలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. పొలాల్లో నీటమునిగి కూరుకుపోయి కుళ్లిపోయిన పంటల స్థితిని రైతులు స్వయంగా కాటసానికి వివరించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆయన ప్రభుత్వ తీరును కాటసాని ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట నష్టంతో త్రీవ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, రుణాల భారంతో కుటుంబ ఖర్చులు అధికమై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. తక్షణ సహాయం కింద ప్రతి పంట సాగు చేసిన రైతుల సమస్యలను సమగ్రంగా అంచనా వేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే గత వైసిపి ప్రభుత్వంలో జగన్‌మోహన్ రెడ్డి ఒక్కరూపాయి భీమా క్లైమ్‌తో రైతులకు పంట నష్ట పరిహారం అందించేలా చేశారన్నారు. టిడిపి ప్రభుత్వం పంటల భీమా క్లైములు ఆలస్యం కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ నిధులను తక్షణమే చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. పవర్ గ్రిడ్‌లో భూములు కోల్పోతున్న రైతులకు సాగులో ఉన్న వారికి కడుపు కొట్టకుండా నష్ట పరిహారం అందచేయాలని అన్నారు. అలాగే అక్టోబరు 16న కర్నూలుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీకి రైతులు అధిక వర్షాలతో నష్టపోయారని, రైతులందరిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపిపి తిప్పన్న, వైసిపి నాయకులు జీకె వెంగన్న, నాగ తిరుపాలు, కాల్వ వెంకటేశ్వర్లు, తిప్పా యపల్లె హరినాథ్ రెడ్డి, శకునాల బీరం శివరాం, పుల్లారెడ్డి, లొద్ది పల్లె ప్రభాకర్ రెడ్డి, పాల కొలను రమేష్, శీను నాయక్, యువరాజు, కొమరోలు నాగశేషులు, బ్రాహ్మణపల్లి రవి తదితరలున్నారు.



పత్తిపంటను పరిశీలిస్తున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి

**పత్తి సాగు చేసిన రైతులను ఆదుకోవాలి : రైతు గోపా రమణారెడ్డి**

అధిక వర్షంతో నీట మునిగి పత్తికి కాయలు కుళ్లి మొగ్గలు రాలిపోయి మొక్కలు ఎండిపోతున్నాయని రైతు కంట కన్నీరు పెడుతున్నారని రైతులను ఆదుకోవాలని రైతు గోపా రమణారెడ్డి అన్నారు. అలాగే 500లు చొప్పున గత ఏడాది ఇన్సూరెన్స్ చేయించిన పంటలకు కూడా ఇంతవరకు ఎటువంటి భీమా నష్ట పరిహారం అందలేదని ప్రభుత్వం, అధికారులు స్పందించాలన్నారు.

**ఉల్లి రైతులను ఆదుకోవాలి : రైతు మధు**

ఉప్పలపాడు గ్రామంలో దాదాపు 400ఎకరా లపైన ఉల్లి పంటను రైతులు సాగు చేశారని గిట్టుబాటు ధర లేక పంటను పొలంలోనే వది లేసే పరిస్థితి నెలకొందని, అలాగే మార్కెట్‌లో ప్రభుత్వం గిట్టుబాటు ధరకి తీసుకుంటున్నా మన్న ఉల్లికి కూడా మార్కెట్‌యార్డులో 2శా తం కమీషన్ వసూలు చేస్తున్నారని ఉప్పల పాడు గ్రామానికి చెందిన రైతు మధు తెలిపారు.

# డీఎస్సీ సాధించిన అభ్యర్థులకు సన్మానం



**చాగలమర్రి మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలో డి ఎస్సీ సాధించిన అభ్యర్థులు సయ్యద్ మత్తుమ్ భాష, ప్రమోద్‌లకు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ చల్లా నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సన్మానించారు. వీరితోపాటు చాగలమర్రిలో డీఎస్సీ సాధించిన డాక్టర్ లిల్లీ ఐజయ్య మార్టిన్, బొగ్గుల సమీనా సయ్యద్, కరిష్మా షేక్, జింక చెస్మి,మిగతా వారందరికీ కూడా అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సల్లా నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ అలాగే ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా డీఎస్సీ విజయవంతంగా నిర్వహించి 16,000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహుడు వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి టైలర్ భాష కామిశెట్టి రమేష్ బాల దస్తగిరి నాగేంద్ర చిన్నప్పుడుదిన్ కింగ్ఫిషెన్ బషీర్ రామతీర్థం తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గిత్త

**మిడుతూరు మేజర్ న్యూస్ :** నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. సోమవారం మిడుతూరు తాహసిల్దార్ కార్యాలయంలోస్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ క్యూర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు వల్ల పౌర సరఫరాల వ్యవస్థలో పాదరర్శకత తీసుకు రానున్నారన్నారు సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కాత రమేష్ రెడ్డి అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెట్టేందుకే స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టారని ఆయన అన్నారు మండల కేంద్రంలోని మద్దిగుండం చెరువు త్వరలోనే పూర్తి చేస్తామని జీవో కూడా జారీ అయిందని త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గిత్త అన్నారు వర్షాలు అధికంగా ఉండటం వల్ల వర్షం తగ్గిన వెంటనే పనులను చేపడతారని పూర్తి చేసి ఆక్కడ రైతులకు నీళ్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు సురేంద్ర నాథ్ రెడ్డి, శివరామిరెడ్డి సర్పంచ్ జయ లక్ష్మమ్మ,ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో దశరత రామయ్య ఇఓఆర్డి సంజన్న వీఆర్వో వెంకటయ్య తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు

# సూపర్ జీఎస్‌టీ.. సూపర్ సేవింగ్స్..పోస్టర్ ఆవిష్కరణ

- జీఎస్‌టీ పన్నుల తగ్గింపుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి – కలెక్టర్ డా.ఏ సిరి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి, అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సూపర్ జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిఎస్‌టి పన్నుల తగ్గింపు వల్ల కలిగే లబ్ది గురించి ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. జిఎస్‌టి పన్నుల తగ్గింపుతో కుటుంబానికి నెలకు దాదాపు రూ.1000ల వరకు ప్రయోజనం కలుగుతోందన్నారు. దుకాణాల్లో పాత ఎమ్మార్పీ ధరలకే నిత్యావసర వస్తువులు అమ్ముతున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో అలా జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఆర్‌డిఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ తదితర శాఖల ఆద్వర్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ర్యాలీలు, ప్రదర్శనలు, వ్యాసరచన, వకృత్వపు పోటీలు తదితరఅ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెసి డా.బి నవ్య, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ నీరజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు సృజనాత్మకత పరీక్షలు




విద్యార్థులతో కళాశాల బృందం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎర్రకోట సెంయింట్‌జాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు సృజనాత్మకతను వెలికి తీసే పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో 300 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. 50 బృందాలుగా వారు బయటకు తీసిన వారిలోని ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టుల, నూతన ఆవిష్కరణలు సాంకేతిక పరిష్కారాలు, సామాజిక సమస్యల పరిష్కారం వంటి విభిన్నమైన అంశాలను ప్రతిభింబించారు. ఇందులో 29 బృందాలను తదుపరి రౌండుకు ఎంపిక చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధాకర్ వెల్లడించారు. ప్రతిభ చాటిన బృందాలకు ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో నలుగురు సీనియర్ అధ్యాపకులు, డాక్టర్ ఎస్ అనీల్ అమృతరాజు, డాక్టర్ కె. చిత్తంబరయ్య శెట్టి, డాక్టర్ మారుతీ ప్రసాద్ యాదవ్, డాక్టర్ పి వీరేష్ , డాక్టర్ నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణ పై గట్టి నిఘా ఉండాలి

## – ఐడి లిక్కర్ ఫ్రీగా జిల్లాను తీర్చిదిద్దాలి



ఈగల్ టీమ్స్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉంచి వాటి నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మత్తు పదార్థాల నియంత్రణపై డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎఎస్పీ మంద జావలి ఆల్ఫోన్స్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉంచి జిల్లాను మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. పది, ఇంటర్, డిగ్రీ తప్పిపోయిన విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం జిల్లాలో మత్తు పదార్థాల లభ్యత ఏమైనా ఉందా మహిళల పట్ల పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారు తదితర అంశాలపై పబ్లిక్ ఆధారంగా ఫీడ్ బ్యాక్ తీసుకుని జిల్లాకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు బోధిస్తూ జిలాఖ్లలో ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. జిలాఖ్లను ఐడి ఫ్రీగా జిల్లాను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పోలీసుల సహకారంతో భవిష్యత్తులో మళ్లీ మద్యం ఉత్పాదకత ఉండకుండా కృషి చేయాలన్నారు. ఏఎస్పీ మంద జావాలి మాట్లాడుతూ 2025లో ఇప్పటి వరకు 11కేసులు నమోదు కావడంతో పాటు సుమారు 17కిలోలు సీజ్ చేయడం జరిగిందన్నారు. పాఠశాలల వంద మీటర్ల పరిధిలో నో స్మోకింగ్ జోన్‌గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యాసంస్థలో ఈగల్, శక్తిటీమ్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా యువతకు అవగాహన నిర్వహించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం 1972టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం నియంత్రణ కోసం చేసిన ఈగల్ టీమ్స్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# స్టాండింగ్ కౌన్సిల్‌కు మూడోసారి గురురాజరావు ఎన్నిక

## – కౌన్సిల్ గౌరవాన్ని నిలబెడతా


న్యాయవాధి గురురాజరావు (ఫైల్

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాధి కరణం గురురాజరావును నియమిస్తూ సోమవారం కౌన్సిల్ తీర్మాణం ఆమోదించింది. సోమవారం చైర్మన్ కె. ఎస్ . రఘు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల సమావేశంలో టేబుల్ అజెండాను ప్రవేశ పెట్టారు. ఇందులో బాగంగా ఈ ఏడాది ఆగష్టున 1193జ 2019జ1 స్టాండింగ్ కౌన్సిల్ కు ముగ్గురు న్యాయవాధులు దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో ఎంజి నర్సారెడ్డి, గురుప్రసాద్ లతో పాటు కరణం గురురాజరావులు ఉన్నారు. వారి సిఫారస్సులు అందుకున్న కౌన్సిల్ పరిశీలనలో గురురాజరావుకు ముచ్చటగా మూడవ సారి స్టాండింగ్ కౌన్సిల్‌కు నియమించడం జరిగింది. టెబుల్ అజెండాను మున్సిపల్ వైస్‌చైర్మన్ నజీర్ అహమ్మద్ ప్రతిపాధించగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. తనకు కౌన్సిల్ అరుదైన అవకావం అందించిందని న్యాయవాధి కరణం గురురాజరావు కృతజ్ఞతలు తెలిపారు.కౌన్సిల్‌నపై ఉంచిన నమ్మకానికి నిబద్ధతతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఇమామ్‌ములకు, మౌజన్‌లకు గౌరవ వేతనం చెల్లించాలి

## – కోడుమూరు ముస్లిం మైనార్టీ నాయకులు


మంత్రి ఫరూక్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోడుమూరు నాయకులు, ముస్లిం నాయకులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఇమామ్‌ములకు, మౌజన్‌లకు గౌరవ వేతనం చెల్లించాలని, మసీదులను, ఖబ్రస్తాన్, ఈద్గాలను అభివృద్ధి చేయాలని, సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతూ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు కోడుమూరు ముస్లిం మైనార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. సోమవారం కోడుమూరు సీనియర్ టీడీపీ నాయకులు కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కోడుమూరు ముస్లిం నాయకులు నంద్యాల టీడీపీ కార్యాలయంలో మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కోడుమూరు ముస్లిం శ్మశాన వాటిక సమస్యను ఖచ్చితంగా పరిష్కరిస్తానని, కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డు వేయిస్తామని, ఇమామ్‌ములకు, మౌజన్‌లకు గౌరవ వేతనం చెల్లిస్తామని, మసీదులను, ఖబ్రస్తాన్, ఈద్గాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి ఫరూక్‌కు విష్ణువర్ధన్‌రెడ్డి, ముస్లిం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, కోడుమూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు, సింగిల్ విండో డైరెక్టర్ గంగాధర్ నాయుడు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రాజు దావుద్ బాషా ఆఫ్ సాప్, ఇంతియాజ్ బాష, నిహార్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# గిరి బలిజ నుండి బలిజను తొలగించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బలిజ సంఘం నాయకులు

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం దొమ్మరుల కులం కొత్తగా ప్రవేశపెట్టిన గిరి బలిజ నుండి బలిజను తొలగించాలని బలిజ సంఘం నగర నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దొమ్మర కులం కొత్త పేరు గిరి బలిజ నుండి బలిజ అన్న పదాన్ని తొలగించాలన్న తమ డిమాండ్‌ను సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. బలిజ, కాపు, తెలగ ఒంటరి తూర్పు కాపు, మున్నూరు కాపు కులస్తుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరాహార దీక్షలకు సంసిద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఈ విషయం సిఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ విషయమై డిఆర్‌ఓతో చర్చించి వినతిపత్రం ఇచ్చి సిఎం కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర బలిజ సంఘం నాయకులు డా. సోమశేఖర్, సింగంశెట్టి, మండ్లెం రవికుమార్, తుమ్మల శెట్టి, ఈశ్వర్ కుమార్, దాదిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మురళీమోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఏఆర్ డీఎస్పీ, ఏఎస్ఐలకు సన్మానం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సుదీర్ఘకాలం పోలీసు శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఆర్మ్‌డు రిజర్వ్‌డుకు చెందిన డిఎస్పీ కె భాస్కర్ రావు, వెల్దుర్తి పిఎస్‌కు చెందిన ఏఎస్‌ఐ బి శివరామిరెడ్డిలను జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. పదవీ విరమణ తర్వాత తమ కుటుంబాలతో సంతోషంగా గడపాలన్నారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, గుణశేఖర్‌బాబు, వేణుగోపాల్, ఆర్‌ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్‌ఐలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


పదవీ విరమణ పొందిన వారిని సన్మానించిన జిల్లా ఎస్పీ, అధికారులు



# ఇమామ్‌లకు గౌరవ వేతనాలు చెల్లించాలి

## – మంత్రికి వినతిపత్రం అందజేత

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణ ముస్లీం ఇమామ్‌లు, మౌజాన్‌లకు గౌరవ వేతనం చెల్లించాలని, ఈద్గాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు ఇమామ్‌లు, మౌజాన్‌లు వినతిపత్రం అందజేశారు. సోమవారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో మంత్రి ఫరూక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు ముస్లీం సోదరుల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు. అలాగే ఇమామ్‌లు, మౌజాన్‌లకు గౌరవ వేతనం త్వరలో చెల్లించి ఈద్గాలు, మసీదులు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు, మౌజాన్‌లు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతిఒక్కరూ గుండె ఆరోగ్యం పై దృష్టి పెట్టాలి

## – డిఎంహెచ్‌ఓ డా. శాంతికళ



ర్యాలీలో పాల్గొన్న డిఎంహెచ్‌ఓ డా. శాంతికళ, ఆసుపత్రి సిఓఓ, వైద్యులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరూ గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని డిఎంహెచ్‌ఓ డా. శాంతికళ అన్నారు. అంతర్జాతీయ హృదయ దినోత్సవం పురస్కరించుకుని కిమ్స్ హాస్పిటల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన హార్ట్ వాక్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంహెచ్‌ఓ డా. శాంతికళ హాజరయ్యారు. అనంతరం కిసాన్ ఘాట్ వద్ద ఉచిత కార్డియాక్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో భాగంగా యువత ఇంటికే పరిమితం అవుతున్నారన్నారు. దీంతో గుండె సమస్యలు వస్తున్నాయన్నారు. కావున యువతతో పాటు ప్రతిఒక్కరు వ్యాయామం చేయడం తమ దినచర్యలో భాగం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కిమ్స్ హాస్పిటల్స్ సిఓఓ డా. సునీల్ సేపూరి మాట్లాడుతూ ఇటీవల కాలంలో మా హాస్పిటల్‌లో అనేక మంది చిన్నారులకు గుండె సమస్యలకు విజయవంతంగా చికిత్సలను అందించామన్నారు. అంతర్జాతీయ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండె పరీక్షల కోసం ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. కిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్టులు డా. నాగేంద్ర ప్రసాద్, డా. సందీప్ కుమార్, డా. అరుణ, డా. ఫరూక్‌లు మాట్లాడుతూ ప్రతి ఏడాది దేశంలో 30లక్షల మంది గుండె సమస్యలతో మరణిస్తున్నారన్నారు. కావున నివారణే చికిత్స కంటే ఉత్తమం అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డా. గోపినాథ్, డా. నవీన్, డా. సుమంత్, ఇతర కన్సల్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ప్రజా దర్బార్‌కు 76 ఫిర్యాదులు

## – జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల బొమ్మలసత్రం వద్దనున్న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. 76 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదులపై విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్ట పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.


ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సునీల్ షెరాన్

# జ్ఞానప్రదాయిని శ్రీసరస్వతీ ఆధ్యంత రహిత శక్తి స్వరూపిణి







**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పరాశక్తి తొలిగా ధరించిన ఐదు రూపాల్లో సరస్వతి మాత ఒకరు ఆ మాత కేవలం చదువులనే కాదు సర్వశక్తి సామర్ధ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందని దేవీ భాగవతం వివరిస్తోంది. జ్ఞానప్రదాతగా శ్రీసరస్వతి మాత ఆద్యంత రహిత శక్తి స్వరూపిణి అని స్తోత్రాలలో స్తుతి స్తారు. బ్రహ్మ సకల సృష్టికర్త కనుక సరస్వ తిని కూడా బ్రహ్మ సృష్టించాడని సృష్టి కార్యం లో తనకు తోడుగా ఉండడానికి తన జిహ్వాపై ఆమెను ధరించాడని ఒక గాథ. బ్రహ్మకు శక్తి స్వరూపిణిగా సరస్వతిని శ్రీమాతాదేవి ప్రసా దించింది. వాక్ బుద్ధి వివేకం విద్య కళలు విజ్ఞానం వీటన్నింటిని ఆధిదేవగా సరస్వతిని పూజిస్తారు. వీణా పాణిగా, హంసవాహి నిగా, మాలాధారిణి గా, సరస్వతి వర్ణనల లో తెలుపు రంగుకు చెందిన వస్తువుల ప్రాము ఖ్యం అధికం. నవరాత్రి ఉత్సవాలలో సరస్వతీ దేవి దివ్య రూపం విద్య జ్ఞానం కళలకు మూలప్రేరణగా పరిగణించబడుతుంది. ఈ రూపంలో అమ్మ వారు సద్బుద్ధి సుభిక్షం ప్ర సాదిస్తారు. నవరా త్ర ఉత్సవాలలో దుర్గమ్మ వైభవోపేతంగా భక్తుల పూజలందుకుంటు న్నారు. అశ్వీయు జ శుద్ధ షష్టి మూలనక్ష త్రం పురస్కరించుకుని అమ్మవారు శ్రీ మహాసర స్వతీగా, శ్రీ విజ యదుర్గాదేవిగా భక్తులను అ నుగ్రహించారు. అమ్మవారిని శ్రీ చక్రనాయకి నిగా, కామేశ్వరీ గా, శ్రీలలితా మహాత్రిపుం సుందరీగా వేదాలు, ఆగమాలు, తంత్రాలు కీర్తించాయి. ఆమె సౌమ్యరూపం సౌభాగ్యం, ఐశ్వర్యం, శు భలక్షణాలు, శాంతి, ఆనందం సంపత్తులు కలిగిస్తాయి. ప్రతి రోజు అమ్మవా రు వివిధ రూపాలైన శ్రీకాత్యాయనిగా, శ్రీగా యత్రీదేవిగా, శ్రీమహాలక్ష్మీదేవిగా, శ్రీఅ న్నపూర్ణమాత, శ్రీకూష్మాండ, స్కందమా త, మహాగౌరి, శ్రీసరస్వతీదేవిగా అలంకర ణలో దర్శనం ఇచ్చారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తిపారవశ్యంతో అమ్మవారి ని ధ్యానిస్తూ ఉత్సవాలను జరుపుకుంటు న్నారు. దేవీ శరన్నవరాత్ర ఉత్సవాలలో భాగంగా అఖిలాండకోటి బ్రహ్మండ నాయ కిని కుటుం బ సభ్యులు అందరూ కలిసి ఆలయాలను సం దర్శిస్తూ శ్రీదుర్గామాతను దర్శనం చేసుకుం టున్నారు. నవరాత్రులను భ క్తులు అమ్మవారి కి ఎంతో నియమనిష్టలతో సంప్రదాయబ ద్ధం గా పూజలు చేస్తున్నారు. దేవీ శరన్న వరా త్రులలో భాగంగా పట్టణంలోని అమ్మవారి ఆలయాలను విద్యుత్ బల్బులతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. భక్తుల పూజ లతో ఆలయాలు మరింత ఆధ్యాత్మికత శోభా యామానంగా మారాయి. దేవి నవరాత్ర ఉత్స వాల్లో భాగంగా ఆలయాలు ఎంతో ఆధ్యాత్మిక శోభను సంతరించు కున్నాయి. నంద్యాల మండలంలోని అన్ని గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో భక్తులు ప్రతిరోజు పూజలు చేస్తున్నారు. భక్తులు తాము తెచ్చిన నైవేద్యా న్ని అమ్మవారికి నివేదించి వచ్చిన వారికి పంచిపెట్టారు.







## శ్రీ మహాగౌరి దుర్గాగా దర్శనమిచ్చిన

# కామేశ్వరీ అమ్మవారు





**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పు ణ్య క్షేత్రంలో దసరా నవరాత్రులలో భాగం గా శ్రీ కామేశ్వరి అమ్మవారు శ్రీ మహాగౌరి దుర్గాగా భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం మూల విరాట్‌లైన శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామి వార్లకు విశేష ద్రవ్య అభిషేకా ర్చన పూజలను వేదపండి తులు వేదమంత్రాలతో నిర్వహించారు. మూల విరాట్ అయిన శ్రీ కామేశ్వరి అమ్మ వారిని శ్రీ సరస్వతి మాత అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రత్యేక యాగశాల లో నేటి ఉభయదాతలను కంకణదారులను చేసి నిత్య హోమాలను నిర్వహించారు. అనంతరం కలశ పూజలు, బాలా పూజలు నిర్వహించారు.

**సహస్ర దీపాలంకరణ సేవ :** దసరా శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం సాయంకాలం సహస్ర దీపాలంకరణ సేవను వైభవంగా నిర్వహించారు. శ్రీ కామేశ్వరి అమ్మవారిని శ్రీ మహాగౌరి దుర్గా అలంకారంలో అలంకరించి సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మలతో పాటు ప్రత్యేక వేదపండితుల వేదమం త్రాలతో విశేష పూజలను నిర్వహించారు. నిరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. పలు వురు చిన్నారులు అమ్మవారికి నృత్య నిరాజనాలు సమర్పిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**– సఫాయి మిత్ర సురక్ష శివిర్ వైద్య శిబిరం ప్రారంభం**

**– రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్**




ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పరిశుభ్రత విష యంలో పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పురపాలక సంఘం పరిధిలోని పారిశుధ్య కార్మికుల కోసం సఫాయి మిత్ర సురక్ష సువిర్ కార్యక్రమంలో భాగంగా శాంతిరాం జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాల సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధుల శుభ్రత, మురుగు కాలువలలో చెత్త తొలగింపు ప్రమాదకర వ్యర్థాల పారవేత వంటి పనుల సమయంలో రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తోందని తెలిపారు. నంద్యాల మున్సిపల్ పరిధిలో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేస్తున్నామన్నారు కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత 15రోజులుగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు శాంతిరామ్ మెడికల్ కళాశాల , ప్రభుత్వ కళాశాలకు ధన్యవాదాలు తెలిపారు. చెత్తను రోడ్లపై కాలువల్లో, ఖాళీ ప్రదేశాల్లో పారేయడం వల్ల పారిశుధ్య సిబ్బంది మళ్ళీ శ్రమించి పరిశుభ్రం చేయాల్సి వస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. సిబ్బంది మొహమాటపడకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మలేరియా, డెంగ్య వంటి వ్యాధులతో పాటు బిపి, షుగర్, కార్డియాక్ అరెస్ట్, డయేరియా, క్యాన్సర్ వంటి వ్యాధులు తెలియకుండా వచ్చే అవకాశం ఉండడంతో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, పోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ అంకిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# తరాలు మారినా..మారని రత్నపల్లె గ్రామ తలరాత కథనానికి స్పందన

# సూర్య ఎఫెక్ట్..

**– జిల్లా అధికారుల ఆదేశాలతో గ్రామంలో పారిశుద్ధ్యపనులు**

**– మరీ శాశ్వత పరిష్కారమాటేమిటీ..?**

**– నేడు శుభ్రం చేశారు..మరీ రాబోయే రోజులు యధాతథమేనా..?**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** తరాలు మారినా...మారని రత్నపల్లె గ్రామ తలరాత కథనా నికి స్పందన వచ్చింది. సోమవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రత్నపల్లె గ్రామంలో మండల అధికారులు, గ్రామ సర్పంచ్ హుటాహుటీన గ్రామంలో పారిశుధ్యపనులు చేపట్టి, డ్రైనేజి కాల్వలను శుభ్రం చేసి, ప్రధాన రహదారిపై నిల్వ ఉన్న మురికిని తొలగించి గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అయితే ఈ శుభ్రత ఒక్కరోజేనా లేక రాబోయే రోజుల్లో కూడా గ్రామంలో పారిశుధ్యపనులు చేపడుతారా లేదా అనే అనుమానాలను గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దినపత్రికలలో కథనాలు వచ్చేంత వరకు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, పారిశుధ్యపనులు చేపట్టాలనే ఆలోచన ఇటు అధికారులకు గాని, అటు సర్పంచ్ మరియు ప్రజానిధులకు గాని ఏ కోసాన లేదా అంటూ బహిరంగంగానే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏదో దినపత్రికలో కథనం వచ్చింది, హుటాహుటీన జిల్లా అధికారులు చెప్పారు, మేము చేసేశాం అన్నమాటే తప్పా అస్సలు మున్ముందు గ్రామంలో పారిశుధ్యపనులు చేపడుతారా లేక ఇలా కంటితుడుపు చర్యలో భాగంగా శుభ్రం చేసేశాం, ఇక సమస్య పరిష్కారం అయిందని చేతులు దులుపుకుంటారా అనే అనుమానాలను గ్రామప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి జిల్లా అధికారులు స్పందించి, మండల అధికారులకు ఆదేశాలిచ్చి గ్రామంలో పారిశుధ్యపనులు చేయడం సంతోషకరం, అయినా ఇలానే వారానికోసారి పారిశుధ్య పనులు చేపట్టి గ్రామాన్ని మురికికూపంగా మారకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యపనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.





యంత్రం సాయంతో డ్రైనేజి కాల్వలో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్న వైనం



తరాలు మారినా.. మారని రత్నపల్లె గ్రామ తలరాత

## జొన్నగిరి పరిసర ప్రాంతాల్లో కొత్త వ్యక్తుల కనిపిస్తే కేసులు నమోదు చేస్తాం


కొత్త వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై ఎన్. సి. మల్లికార్జున

**తుగ్గలి ,మేజర్ న్యూస్:** మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిడిరాయి, ఉప్పర్లపల్లె గ్రామాల పరిసర ప్రాంతాలలో ఎవరైనా వజ్రాలు వెతుకుతూ కొత్త వ్యక్తులు కనిపిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని జొన్నగిరి ఎస్సై ఎన్. సి. మల్లికార్జున తెలిపారు. సోమవారం వజ్రాల వెతికెందుకు వచ్చిన కొత్త వ్యక్తులకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకనుంచి ఈ ప్రాంతంలో ఎవరు కొత్త వ్యక్తులు కనిపించకూడదని తెలిపారు. కొత్త వ్యక్తులు రావడం వల్ల ఈ ప్రాంతంలో దొంగతనాలు జరుగుతున్నాయని, దీంతో గ్రామాలలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. అలాగే యువత కూడా చెడు మార్గంలో నడిచెందుకు అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో ఇక నుంచి ఈ ప్రాంతంలో వజ్రాలు వెతుకుతూ కొత్త వ్యక్తులు కనిపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. అలాగే కొత్త వ్యక్తులకు ఎవరైనా వజ్రాల వ్యాపారస్తులు గాని, హెూటల్ నిర్వాహకులు గాని ఆశ్రమం కల్పిస్తే అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్లు విడుదల



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అన్యాయానికి గురైన వైయస్సార్ పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ స్కానర్స్‌లను ఏర్పాటు చేశామని మండల కో- ఆప్షన్ సభ్యులు చిన్నశాలు, ఆ పార్టీ ఉపాధ్యాక్షులు సుభాష్ తెలిపారు. అనంతరం డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతు పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్యేల్యే కంగాటి శ్రీ దేవమ్మ, కృష్ణగిరి మండల పరిషత్ అద్యక్షులు డాక్టర్ కంగాటి వెంకట్రామి రెడ్డి ప్రతేక చోరవ తీసుకోని డిజిటల్ బుక్ స్కానర్స్‌లను ఏర్పాటు చేశారని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎ. జయరామిరెడ్డి, రామళ్ళ కోట ఉశ్శైన్ సాహెబ్, చిన్నయ్య యాదవ్, బి.శేఖర్, బందెల హనుమంతు, వడ్డె రాజు, పడిగ బాలమద్దిలేటి ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**



గుర్తు తెలియని వ్యక్తి (మగ) బనగానపల్లె పట్టణంలో ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ఇతని వయస్సు దాదాపుగా 40 సంవత్సరాలపైన ఎత్తు 5.7 అడుగులు వొంటిపై దుస్తులు సిమెంట్ కలర్ ఆఫ్ టీషర్ట్, లైట్‌బ్లూ కలర్ టీచర్ట్, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించారు. ఇతని ఆచూకి తెలిసిన వారు బనగానపల్లె పోలీసులు 9121101124, 9059041018 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని బనగానపల్లె పోలీసులు తెలిపారు.

## నగర అభివృద్ధిలో రవీంద్ర విద్యాసంస్థల భాగస్వామ్యం



**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** కర్నూలు నగర అభివృద్ధికి తమవంతు సహకారం అందించేందుకు రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు వచ్చింది. సోమవారం రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి పుల్లయ్య, చైర్మన్ జీవియం మోహన్ కుమార్, సిఈఓ జి గోపినాథ్, వైస్ చైర్మన్ జి వంశీధర్‌లు నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్‌ను కలిస నగర సుందరీకరణలో మా సంస్థ తరపున ముందుండి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా చేపట్టబడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో నగరాన్ని కూడా వైజాగ్ వంటి మహానగరాల సరసన నిలిపేందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం మంత్రిని కలిసి ఈ ప్రణాళిక వివరించగా ఆయన ఈ కార్యక్రమాన్ని స్వాగతించి అభినందించారన్నారు.

## చౌడేశ్వరీ అమ్మవారి సన్నిధిలో దేవాదాయ, ధర్మాదాయశాఖ రీజనల్ జాయింట్ కమీషనర్

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**



నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారిని సోమవారంనాడు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మల్టీ జోన్ - 2 రీజనల్‌జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అసిస్టెంట్ కమీషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి, ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, వేద పండితులు పూజ అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు.

# 2.0 లో శిల్పా అంటే ఏంటో చూపిస్తా..!

**-అధికారం ఇస్తే అరాచకాలు చేస్తారా..?**
**-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్‌లో అన్ని లెక్కలు చేరుస్తాం..**
**-వైసిపి అధికారం వచ్చాక అందరి లెక్కలు తెలుస్తాం..**
**-నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి**
**-డిజిటల్ బుక్ పోస్టర్ ను లాంచ్ చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి , ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా , వైసిపి నేతలు , నాయకులు**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** 2.0లో శిల్పా అంటే ఏంటో చూపిస్తానని, అధికారం ఇస్తే ఇన్ని అరాచకాలు చేస్తారా అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.సోమవారం శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్వగృహంలో డిజిటల్ బుక్ లో నమోదు కొరకు రూపొందించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ,వైసీపీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్‌భాషా మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర మాజీ ఉమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు డా.శశికళారెడ్డి, నంద్యాల మండల వైసీపీ అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, డిస్ట్రిక్ట్ ఇనటలెక్చువల్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష,డిస్ట్రిక్ట్ స్పోక్ పర్సన్ అనీల్ అమృతరాజ్, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, నెరవాటి సత్యనారాయణ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు, మర్డర్లు, కక్ష సాధింపు చర్యలు, ఆస్తుల విధ్వంసం, ఆక్రమణలు, ఇలా అనేక అన్యాయాలకు తెరతీసిందని అన్నారు. ఇటువంటి చర్యలను కాలం మరచిపోవచ్చని,జరిగిన అన్యాయాలను, అక్రమాలను మరచి పోకుండా భద్రపరిచేందుకు వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించడం జరిగిందని, ఇవ్వబడిన క్యూర్ కోడ్ ను స్కాన్ చేసి అందులో జరిగిన అన్యాయాలను రిజిస్టర్ చేయాలని కోరడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన కాలంలో అధికారులు అన్యాయంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని, ఇటువంటి వారు భవిషత్తులో జవాబు చెప్పకతప్పదని, మూల్యం చెల్లించక తప్పదని, వడ్డీతో సహా బదులు ఇవ్వాల్సి వస్తుందన్నారు.వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ డిజిటల్ బుక్‌లో అన్ని లెక్కలు చేరుస్తామని,వైసిపి అధికారం వచ్చాక అందరి లెక్కలు తెలుస్తామని కూటమి ప్రభుత్వాన్ని ఘాటుగా హెచ్చరించారు.

## శ్రీ సరస్వతీదేవి అలంకారంలో కాళికామాత దర్శనం





**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :**పట్టణంలోనిశ్రీకాళికామాతఅమ్మవారి ఆలయం లో దసరా శరన్నవరాత్రులు ఆలయ కమిటీ చైర్మన్ దుర్గడ్డ రవీంద్ర చారి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 8వ రోజు అయిన సోమవారం శ్రీ కాళికామాత అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు చంద్రశేఖర ఆచార్యులు, లోకేశ్వరాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఉభయదారులచే శ్రీ చక్ర పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా దురుగడ్డ శిల్పి రామకృష్ణమాచార్యులు ధర్మపత్నులు వెంకటరమణమ్మ, విజయలక్ష్మి కుమారులు జగదీశ్వరాచార్యులు ధర్మపత్ని పద్మావతి, బాల మురళిఆచార్యులు ధర్మపత్ని పుష్పవతి,బాలసుబ్రమణ్యంఆచార్యులు ధర్మపత్ని పల్లవి, గోపాల జయక్రిష్ణమాచార్యులు ధర్మపత్ని శ్రీదేవి, జి. వరలక్ష్మి కుటుంబసభ్యులు, అలాగే కీ.శే. శిల్పి అన్నయ్యా ఆచార్యులు ధర్మపత్ని లక్ష్మీదేవి, కుమారులు ఎస్ వి వీరబ్రహ్మేంద్ర ఆచార్యులు, ఎస్‌విఅర్‌నరసింహాఆచార్యులు సాయంత్రం శిల్పి నాగరాజు ఆచార్యులు ధర్మపత్ని ధనలక్ష్మి లు ఉభయదారులుగా వ్యవహరించి పూజలు నిర్వహించారు. సోమవారం మూలానక్షత్రం సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు బిందెసేవ కార్యక్రమం నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణులు శ్రీ కలికామాత ఆలయంలో దసరా సరన్నవరత్రుల సందర్భంగా మూలానక్షత్రం సందర్భంగా అమ్మవారికి బిందేసేవ నిర్వహించారు.మేలతాళాలు మంగళ వాయిద్యాలనడుమవిశ్వ బ్రాహ్మణ బ్రహ్మచారులు అమ్మవారి కలశాన్ని ప్రతి విశ్వ బ్రాహ్మణుని ఇంటికి వెళ్లి పూజలు నిర్వహించారు. అర్చకులు రెండు కళాశాలలో ఆవాహన చేసి పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీసభ్యులు, మహిళాకమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన కొలనుభారతి

**– అధిక సంఖ్యలో చిన్నారులకు అక్షరాభ్యాసం**


మహా మంగళ హారతులు ఇస్తున్న పురోహితులు


క్యూలైన్‌లలో వేచివున్న భక్తులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రుల సంద్భంగా క్షేత్రం భక్తులతో నిండపోయింది. శరన్నవరాత్రుల 8వ రోజైన మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఉన్న అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి చారుగోషిణీ నదీ జలాలతోఅభిషేకించారు. పంచామృతాలతో అభిషేకం చేశారు. ప్రత్యేక పూలతో అలంకరణ గావించారు. కుంకుమార్చన, పుష్పార్చన, మహా మంగళ నైవేధ్యం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు బియ్యం భీజాక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి దాదాపు 210 మంది పైగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. దీంతో క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ కరవు.. ఇబ్బందులు పడ్డ భక్తులు :** మూల నక్షత్రం సందర్భంగా కొలనుభారతి క్షేత్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు జరుగుతుండగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణ కరవైంది. కేవలం తాత్కాలిక సిబ్బంది, పురోహితుల సమక్ష్యంలోనే పూజలను నిర్వహించడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి క్షేత్రం అయినప్పటికి నామమాత్రంగా అయినా దేవాదాయ శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదు. దీంతో పురోహితులు నామమాత్ర పూజలు చేసి భక్తుల నుంచి చేతివాటం ప్రదర్శించారు. భక్తుల నుంచి దర్శనం టిక్కెట్లను తీసుకునే వారు లేరు. మొత్తం 210 అక్షరాభ్యాసాలు జరిగినట్లు సిబ్బంది తెలిపినప్పటికి అనధికారికంగా భక్తుల నుంచి డబ్బులు తీసుకుని అక్షరాభ్యాసం నిర్వహించినట్లు భక్తులే తెలిపారు. దీంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు ఎవరికి చెప్పాలో తెలియక తికమకపడ్డారు. అమ్మవారి ఆలయంలోనూ, దర్శించుకునే సమయంలోనూ పూజారులు నామమాత్రంగా ఉండటంతో భక్తులు అసహనానికి గురయ్యారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆలయంపై దేవస్థానం అధికారుల పర్యవేక్షణ ఉంచాలని భక్తులు కోరారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**

యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి యాగంటిపల్లె గ్రామానికి చెందిన తలారి మనోహర్ సుజాత దంపతులు 29,200 రూపాయల విరాళాన్ని ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ..వైసిపి మండల అధ్యక్షుడు టిఎన్ఆర్ నాగరాజు



**పాములపాడు మేజర్ న్యూస్ :** వైసిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన డిజిటల్ బుక్ వైసిపి కార్యకర్తలకు శ్రీరామరక్షని పాములపాడు మండల వైసీపీ నాయకులు టీఎన్ ఆర్నాగరాజు తెలిపారు. సోమవారం టిఎన్ ఆర్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'డిజిటల్ బుక్'ను చెల్లిమిళ్ళ సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, కోఆపేడ్ నెంబర్ ముర్తుజా అలీలతో కలసి ఆవిష్కరించారు. ఆయనమాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే 'డిజిటల్ బుక్' ప్రవేశపెట్టారనిప్రజా ప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలని, కానీ చంద్రబాబు కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారని వైసిపిలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుందని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేస్తున్నామని, అధికారంలోకిరాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని చెప్పారు. బాధితులు ఎవరైనా సరే 'డిబి.డబ్ల్యూఇవైఎస్ ఆర్సిపి.కాం' అనే వెబ్సైట్లో నమోదు చేయవచనని తెలిపారు. 040-49171718 నంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయచ్చునన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జబ్బార్,పుల్లయ్య,శివలింగం, జంషీర్ భాష, ఇంతి యాజ్,ఇబ్రాహీం,సురేష్, దరగయ్య, స్వామి దాసు, ఓబన్న, ఓబులారెడ్డి, చలమరెడ్డి, కృష్ణారెడ్డి, బండి నాగరాజు, నరసింహు లు, చరణ్, కమలాకర్, యుగంధర్ రెడ్డి,బాలునాయక్, ప్రభాకర్, తిరుపతయ్య, లింగ స్వామి, కృపాకర్,రఘురాం రెడ్డి, సేసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్‌లో రసాభాస..!

- -స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదం పై రగడ
- -3వ వంతు మెజారిటీతో ఆమోదం
- -వాయిదా వేయాలంటూ కూటమి కౌన్సిలర్లు డిమాండ్
- -ఆస్తి, నీటి, పురపాలక దుకాణ అద్దెలపై జిఎస్టీ తగ్గించాలి
- -డీఎస్సీ విజయవంతం పట్ల టీడీపీ కౌన్సిలర్లు హర్షం..

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు మున్సిపల్ సాధారణ సమావేశంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామక ఆమోదంపై సోమవారం జరిగిన సమావేశంలో రగడ చోటు చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కె.ఎస్. రఘు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అజెండాలోని 16 అంశాలు టేబుల్ అజెండా అంశాలను ఆమోదిస్తూ మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే పురపాలక సంఘ ఆస్తి పన్ను, నీటి పన్ను పురపాలక దుకాణ సముదాయాల అద్దెలపై ఐదు శాతం జీఎస్టీని మాత్రమే విధించే విధంగా



వాయిదా వేయాలంటూ వాదిస్తున్న కూటమి కౌన్సిలర్లు

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామక జాప్యం వల్ల పురపాలక సంఘానికి సంబంధించిన ఆస్తుల పరిరక్షణ విషయంలో మూడు కేసులను కోర్టు డిస్మిస్ చేసిందనిఅందుకే తక్షణమే నియామక ప్రక్రియ పూర్తి చేయాలని అందుకు సంబంధించి మున్సిపల్ నోటిఫికేషన్ ప్రకారం ముగ్గురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో ఎంకే గురు రాజారావు, యస్ జీ గురు ప్రసాద్, ఎంజి నర్సిరెడ్డి ఉన్నట్లు తెలిపారు. ఈ జాప్యం వల్ల పట్టణంలోని అంభా భవాని ప్రాంతంలోని 33 సెంట్లు స్థలం సంబంధించిన కేసును డిస్మిస్ చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. అందుకే పురపాలక చట్టం అనుసరించి సెక్షన్ 84 ప్రకారం హాజరైన సభ్యుల మూడవ వంతు మెజారిటీతో ఎంకే గురు రాజారావును ప్రతిపాదిస్తున్నట్లు వైసిపి సభ్యులు చైర్మన్ కేస్ రఘుకు సంతకాలతో కూడిన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంలో టీడీపీ కౌన్సిలర్లు తమ వ్యతిరేకిస్తున్నామంటూ వాగ్వివాదానికి దిగారు. ఈ అంశాన్ని



వాదోపువాదాలు చేసుకుంటున్న టీడీపీ, వైసీపీ సభ్యులు

వాయిదా వేయాలని పట్టుబట్టారు. అయితే చైర్మన్ మూడో వంతు మెజార్టీ ఉండడంతో ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డిఈఈ రాజు నాయక్, ఏఈ కరుణాకర్,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళిక అధికారి రాజేష్, అకౌంటెంట్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ విడుదల



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్యాయానికి గురైన వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ విడుదల చేసినట్లు ఎంపిపి నారాయణదాసు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైఎస్సార్ పార్టీ నాయకులు శ్రీరంగడులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ ఇంచార్జీ కంగాటి శ్రీదేవమ్మ ఆదేశాల మేరకు పత్తికొండలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ మండల కన్వీనర్ కారం నాగరాజు యాదవ్ అధ్యక్షతన డిజిటల్ బుక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 16నెలల్లో రాష్ట్రంలో అన్యాయానికి గురైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకోసం డిజిటల్ బుక్లేట్ను రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అన్యాయానికి గురైన కార్యకర్తలు డిజిటల్ బుక్ నెం. క్యూర్ కోడ్ చేసి ఫిర్యాదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బలరాముడు, సర్పంచులు ఆంజనేయులు, రంగనాయక్, లక్ష్మీ నాయక్, ఎస్టీసెల్ నాయకులు భాస్కర్ నాయక్, ఎంపిటీసీలు నెట్టేకల్లు, కృష్ణారెడ్డి, కేశప్ప, వైసీపీ నాయకులు తిమ్మరాజు, రవి, దొరస్వామి, సహదేవుడు,ఆదినారాయణ, మోహన్, బాలు, నూర్ బాష, శ్రీరాములు, రంగనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్సై శివరామిరెడ్డికి సన్మానం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై శివరామిరెడ్డి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనను జిల్లా ఎస్పి విక్రాంత్‌పాటిల్ సోమవారం ఎస్పి కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పి విక్రాంత్‌పాటిల్ మాట్లాడుతూ సుధీర్ఘకాలం పోలీసుశాఖలో విధులు నిర్వహించి, పోలీసు సిబ్బంది విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఏఎస్సై బి.శివరామిరెడ్డి ఉమ్మడి జిల్లాల్లోని నందికొట్కూరు, బ్రాహ్మణకొట్కూరు, బనగానపల్లి, నాగలాపురం, తుగ్గలి, కర్నూలు ఫోర్త్ టౌన్, టూ టౌన్, ట్రాఫిక్, వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారన్నారు. విరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా గడపాలని, ఏవైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పి సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ హుస్సేన్‌పీరా, కర్నూలు డిఎస్పి జె.బాబుప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, శివశంకర్, గుణశేఖర్‌బాబు, వేణుగోపాల్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్సైలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఏఎస్సై శివరామిరెడ్డిని సన్మానించిన ఎస్పి, పోలీసు అధికారులు

# ఇన్‌ఛార్జ్ మున్సిపల్ కమీషనర్‌గా ఆనంద్



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ పురపాలక సంఘం ఇన్‌ఛార్జ్ కమీషనర్‌గా ఆనంద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న కిషోర్ దీర్ఘకాలిక సెల వు పై వెళ్లడంతో ఆయన స్థానంలో మేనేజర్‌గా పని చేస్తున్న ఆనంద్‌ను ఉన్నతాధికారులు నియమించారు. ఈ మేరకు ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ఆనంద్ కు సిబ్బంది పూలమాలవేసి అభినందనలు తెలిపారు.

# వైసీపీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది




డిజిటల్ క్యూఆర్కోడ్ పోస్టుల్ను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** వైసీపీ పార్టీలో కష్టాలలోఉన్న ప్రతికార్యకర్తకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ, మండల వైసీపీ కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శి ప్రమోద్క సమారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండలోని వైసీపీ కార్యాలయం నందు అన్యాయాలకు గురువుతున్న పార్టీ కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ క్యూఆర్ కోడ్‌ను, పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 నెలలుగా వైసీపీ పార్టీ కార్యకర్తలపై కూటమీ నాయకులు అ క్రమ కేసులు పెట్టడం దౌర్జన్యాలకు పాల్పడటం, వంటి పరిణామాలు జరుగుతున్నాయి కావున డిజిటల్ క్యూఆర్కోడ్ ద్వార అక్రమాలకు బలి అయిన కార్యకర్తలు నేరుగా మాజీ సీఎం జగన్కు తెలియజేవచ్చునని తెలిపారు. కార్యకర్తలకు దైర్యంనుఆత్మవిశ్వాసంనునింపేందకుముఖ్యలక్ష్యంఅన్నారు. ఈ కార్యక్రమంలో మన్సూర్, జిల్లా వైసీపీయూత్ కార్యదర్శి ఇమ్రాన్,దొరబాబు,అగ్రహరంనాగిరెడ్డి,చికెన్రాజా, గంగాధర్, గోవిందు, దేవేంద్ర, మత్యవల్లబుడు, పుట్టపాశం నాగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిఎస్‌టి తగ్గింపు పై ప్రజలకు అవగాహన




**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**మండలంలోని మల్లె వేముల? గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఈదుల సరోజమ్మ అధ్యక్షతన పంచాయతీ కారయదర్శి నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాలకి జీఎస్టీ వల్లఏఏ వస్తువులు ఎంత జీఎస్టీ తగ్గించటం జరిగింది, దాని వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకి వివరించారు.. 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జీఎస్టీ 2.0ని ఆవిష్కరించడంతో భారతదేశ జీఎస్టీ పాలన ఒక మైలురాయి అన్నారు జిఎస్‌టి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు తక్కువ ధరలలో నిత్యావసర వస్తువుల అందుబాటులోకి వచ్చాయని ప్రజలకు వివరించారు. అనంతరం జిఎస్‌టితగ్గింపు పై ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించేలా ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలగ సచివాలయ సిబ్బంది బాలదస్తగిరి,లోహిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కర్లకుంట గ్రామానికి చెందిన 23 ఏళ్ళ మహిళ (చాకలి శిరీషా, భర్త మహేష్)ఈ నెల 28న అదృశ్యం అయినట్లు ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు. ఆమె భర్తను విచారించామన్నారు. తుగ్గలి మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన ఆ మహిళ తల్లి పులికొండ,తండ్రి చాకలి రంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్త చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# భారీ వర్షానికి కూలిన మట్టిమిద్దె

– ప్రభుత్వం ఆదుకోవాలంటూ బాధితుడి ఆవేదన



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఓ మట్టిమిద్దె కూలిపోయిన సంఘటన చోటు చేసుకొంది. అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల మేరకు గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ మట్టిమిద్దె భారీ వర్షానికి శుక్రవారం రాత్రి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్టయ్యింది. బాధితుడు వెంకటేష్ తనను ఆదుకోవాలని సోమవారం తహశీల్దార్ రమాదేవికి విన్నవించారు. నివేదిక తయారుచేసి ప్రభుత్వం ఉన్నతాధికారులకు పంపుతామనితహశీల్దార్ తెలిపారు.

# శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్,న్యూస్:**

నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి ఆలయ అభివృద్ధికి నందవరం గ్రామ వ్యాస్తవ్యులు రేగుబాల కులాయ్ వారి ధర్మపత్ని వెంకట లక్ష్మమ్మ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ. 60వేల విరాళాన్ని ఆలయ డెవిలప్‌మెంట్ కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

సూర్య www.suryaa.com



# గుండె వ్యాధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన చాలా అవసరం : ఎస్పీ సునీల్ షేరాన్

- ప్రపంచ గుండె దినోత్సవ ర్యాలీ ప్రారంభించిన ఎస్పీ సునీల్ షేరాన్
- ఇండస్ హార్ట్ ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో "గుండె రక్షణ కోసం నడక", ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహణ
- మితాహారం, క్రమం తప్పని వ్యాయామం, పొగాకు దూరంగా ఉండటం గుండెకు రక్షణ కల్పిస్తుంది : ఎస్పీ సునీల్ షేరాన్..



ప్రపంచ గుండె దినోత్సవ నడక ర్యాలీ ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్. చిత్రంలో ఏ ఎస్ పి జావలి ఆల్ఫోన్స్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ తదితర వైద్యులు.


నంద్యాల జిల్లా నూతన ఎస్పీ సునీల్ షేరాన్ ను సత్కరిస్తున్న ఇండస్ హార్ట్ ఆసుపత్రి, ఐఎంఏ వైద్యులు.



"గుండె రక్షణ కోసంనడక," లో పాల్గొన్న వైద్యులు, వైద్య సిబ్బంది

**నంద్యాల టౌన్,మేజర్‌న్యూస్ :** గుండె వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన చాలా అవసరమని నంద్యాల ఎస్పీ సునీల్ షేరాన్ అన్నారు. సోమవారం ప్రపంచ గుండె దినోత్సవ సందర్భంగా ఇండస్ హార్ట్ ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో "గుండ రక్షణ కోసం నడక" ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని నడక ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ మితాహారం, తగినంత వ్యాయామం, పొగ తాగడం వంటి ఇతరులవాట్లకు దూరంగా ఉండటం ద్వారా గుండెను పది కాలాలపాటు పదిలంగా రక్షించుకోవచ్చు అని అన్నారు.ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ ప్రజల అవగాహన కోసం ఐఎంఏ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాధుల పట్ల తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి ర్యాలీలు,సదస్సులు ఆయా జబ్బుల ప్రత్యేక రోజులలో నిర్వహిస్తూ ఉన్నామన్నారు. ఇండస్ ఆసుపత్రి గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ జహంగీర్,డాక్టర్ మురళీకృష్ణ,గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కోటి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థూలకాయం రాకుండా చూసుకోవడం ద్వారా, షుగరు బీపీ వంటి జబ్బులు ఉన్నవారు సరైన చికిత్స తీసుకుంటూ నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా, నిత్యం క్రమం తప్పకుండా నడక తదితర వ్యాయామాలు చేయడం ద్వారా, పొగాకు దూరంగా ఉండటం ద్వారా గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు అన్నారు. ఛాతీ లో నొప్పి, ఒళ్లంతా చెమటలు పట్టడం,ఛాతీ నొప్పి భుజానికి, వెనుకకు, దవడకు పాకినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు అజాగ్రత్త చేయరాదన్నారు. ఎటువంటి శ్రమ, మెట్లు ఎక్కడం, ఎక్కువ దూరం నడవడం లాంటివి చేయకుండా వెంటనే ఈసీజీ తీసి ఇతర పరీక్షలు చేసి అది గుండె పోటా కాదా అని నిర్ధారణ చేసే ఆసుపత్రుల దగ్గరికి వెళ్లడం ఎంతో అవసరం అన్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో మొదటి గంట చాలా కీలకమన్నారు. ఆ సమయంలో సరైన చికిత్స చేస్తే ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చు అన్నారు. ఒకసారి గుండెపోటు వచ్చిన వారు యాంజియోగ్రామ్ పరీక్ష చేయించుకుని గుండె రక్తనాళాలు మూసుకుపోయి ఉన్నాయా లేదా చూసుకుని అవసరం అయితే యాంజియో ప్లాస్టి, లేదా ఎక్కువ నాళాలు మూసుకుపోతే బైపాస్ ఆపరేషన్ చేయించుకోవలసి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవలో ఈ చికిత్సలను పొందుపరిచారని అన్నారు. ఇండస్ ఆసుపత్రి నుండి ప్రారంభమైన "గుండె రక్షణ కోసం నడక " ర్యాలీ సంజీవనగర్ గేట్ వరకు కొనసాగింది. పెద్ద ఎత్తున వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది గుండె రక్షణకు సంబంధించిన స్లోగన్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ జావలి ఆల్ఫోన్స్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, టూ టౌన్ సిఐ అస్రార్ భాష, వన్ టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ హరినాథ రెడ్డి, డాక్టర్ విజయబాబు, డాక్టర్ వివేకానంద రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ షర్మిల, డాక్టర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంకును అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తాం

- పద్మశ్రీ మాచాని సోమప్ప ఆశయాలకు అనుగుణంగా ముందుకు
- ఐదు లక్షల నుండి రూ.10 లక్షలకు రుణం పెంచేందుకు చర్యలు
- సర్వసభ్య సమావేశంలో బ్యాంకు చైర్మెన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి


మాట్లాడుతున్న టౌన్ బ్యాంకు చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలు, చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించిన ది-ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకును ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నామని బ్యాంకు చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండ నర్సప్పలు పేర్కొన్నారు. స్థానిక కుర్ని కల్యాణ మండపంలో బ్యాంక్ సిఓ కళావతి ఆధ్వర్యంలో 80వ బ్యాంక్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంక్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు, సభ్యులు, ఖాతాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టౌన్ బ్యాంకు వందమంది సభ్యులతో ప్రారంభమై నేటికి 14 వేల మంది సభ్యులతో ఆర్థికంగా బలపరుస్తూ ముందుకు పోతుందన్నారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఆశయాలకు అనుగుణంగా, ఆర్బిఐ నిబంధనల ప్రకారం ముందుకు పోతున్నట్లు తెలిపారు. బ్యాంకులో ఆరు రకాల రుణాలు అందిస్తున్నామన్నారు. 2024 -25కు 46 లక్షల రూపాయలు బ్యాంక్ ఆదాయంలో ఉందన్నారు. సభ్యులకు డివిడెంట్ ఇచ్చేందుకు చర్యలు కూడా తీసుకుంటున్నామని, అలాగే ఇప్పటివరకు ఐదు లక్షల వరకే ఉన్న రుణం 10 లక్షలకు పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా సకాలంలో రుణాలు తీసుకున్న వారు చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి దోహదపడాలన్నారు. చిరు వ్యాపారస్తులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంక్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఉప్పర రవికుమార్, నవీన్ కుమార్, నరసింహులు, మహబూబ్, భీమేష్, గిరి, వెంకటేశ్వరరెడ్డి, వాల్మికరాజు, పట్టణ టీడీపీ అధ్యక్షులు మాచాని మహేష్ బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి

**- పారిశుద్ధ్య నిర్వహణలో జాప్యం వహిస్తే కఠిన చర్యలు**

**- కలెక్టర్ డా.ఏ సిరి**


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో జాప్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లాగిన్‌లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని సిఎంఓ గ్రీవెన్స్‌కు సంబంధించి ఆదోని సబ్‌కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 2, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, జిల్లా రిజిస్ట్రార్, డిఎంహెచ్ఓ, డిఆర్‌డిఏ, పంచాయతీరాజ్, ఏపిఐఐసి జెడ్ఎంల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్‌లో ఉన్న వాటిని గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని, గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేదని ఫిర్యాదులు వస్తే సంబంధిత సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జడ్‌పి సిఈఓ, మున్సిపల్ కమీషనర్‌లు ఈ అంశంపై పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెసి డా.బి నవ్య, డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**- జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పీ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతుల రూపంలో స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 79 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసి సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

# మంత్రి ఫరూక్‌ను కలిసిన కోడుమూరు ముస్లిం సోదరులు


మంత్రి ఫరూక్‌ను కలిసిన ముస్లిం సోదరులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కోడుమూరు టిడిపి సీనియర్ నాయకులు, కెడిసిసి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కోడుమూరు పట్టణ ముస్లిం సోదరులు రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను సోమవారం నంద్యాలలో కలిశారు. విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వారి స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్, సిసి రోడ్డు ఎస్టిమేషన్స్ తయారు చేయించి మంత్రికి అందచేశారు. ముస్లిం సోదరుల స్మశానవాటిక సమస్య గురించి మంత్రికి వివరించారు. కచ్చితంగా వారికి కాంపౌండ్ వాల్, సిసి రోడ్డు వేయించాలని మంత్రి ఫరూక్‌కు విష్ణువర్ధన్ రెడ్డి విన్నవిచారు. స్పందించిన మంత్రి తగు ఎస్టిమేషన్స్ వేసి అమౌంట్‌ను ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మంత్రి ఎన్ఎండి ఫరూక్, విష్ణువర్ధన్ రెడ్డిలకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్మన్ మల్లికార్జున గౌడ్, కోడుమూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్ గంగాధర్ నాయుడు, కోడుమూరు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రాజు, దావుద్ బాషా, అఫ్‌సాప్, ఇంతియాజ్ బాషా, నిహార్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

